THE LARGEST CIRCULATED TELUGU WEEKLY
సపరివార పత్రిక
స్వాతి









# 30.6.2017 సంచిక విశేషాలు

## స్పెషల్ ఫీచర్స్

» **మీకు బిజినెస్ చేయాలని వుందా :** వుంటే ఈ ఆర్టికల్ చదవండి. మీకే రంగంలో సంపూర్ణ సామర్థ్యం, అనుభవం వున్నదో దానిలోకి దిగాలి. అప్పుడే పోటీదారుల చేతిలో అంత సులభంగా మోసపోవడం జరగదు. మీరు చేయబోయే వ్యాపారం గురించిన మెలకువలు తెలుసుకోవాలి. దానిగురించి కూలంకుషంగా అధ్యయనం చేయాలి. పెట్టుబడిని ఎలా సేక రించుకోవాలి? ఖర్చును ఎలా అంచనావేయాలి? మొదలైనవాటిగురించి చక్కని అవగాహన వుంటే మీకు వైఫల్యాలు కలగవు. మరి ఇంక ఆలస్యం ఎందుకు? వెంటనే ఈ ఆర్టికల్‌ని చదివేసి ఆనక వ్యాపారపు ఆలోచనలు చేయండి!!!

» **వితంతు జీవితం విషాదం :** మన దేశంలో నలభై ఆరు మిలియన్లమంది మహిళలు భర్తను కోల్పోయి బతుకుతున్నారని అంచనా! సమాజంలోని వితంతువులలో ఒక్కొక్కరిది ఒక్కో దీనగాథ. శారీరకంగా, మానసికంగా హింసకు గురవుతున్నవారున్నారు.

లైంగికంగా దోపిడీకి గురవుతున్నారు. పిల్లల భవిష్యత్తు దృష్ట్యా అన్ని రకాల కష్టాలను దిగమింగుతున్నారు. జూన్ 23వ తేదీని 'విడోస్ డే'గా ప్రకటించారు.

ఆ సందర్భంగా వితంతు జీవితాల విషాదం గురించి తెలుసుకుని తీరాల్సిందే!!! మరి ప్రభుత్వం వారికోసం ఏమైనా పథకాలను చేపట్టిందా అన్నది కూడా ఓ ముఖ్య విషయం. వారి గురించి మరిన్ని వివరాలను చదవండి!!!

» **పురిలో వుండే జగన్నాథుడు :** ఏ వ్యక్తయినా ఎంతో గొప్పదిగా భావించే మోక్షమనే దాన్ని ఇచ్చే పురాలు ఏడుమాత్రమేనట. వాటిలో ఒకటి పురిక్షేత్రం. ఆ పురిక్షేత్రం గురించి, పురిలో వుండే జగన్నాథుడి గురించి రథోత్సవం గురించి తెలుసుకుందాం!!!

» **చిక్కులు విడదీయాలి :** లేకుంటే జుట్టంతా చిక్కులే. శిరోజాలు మెత్తగా పట్టుకుచ్చులా వుంటే ఆ అందమే వేరు. పొడవుగా వుంటే మరింత అందం. నచ్చిన హెయిర్ స్టైల్స్ చేసు కోవడానికి అనుకూలంగా వుంటుంది. జుట్టు రింగులు తిరిగితే ముచ్చటగొల్పుతుంది. కాని చిక్కులుపడిపోతుంటే మాత్రం చాలా సమస్యలుంటాయి. ఆ సమస్యలను పోగొట్టే విధానా లను లేడీస్ స్పెషల్‌గా అందిస్తున్నాం.

» **విశేష విలాసాలు :** ప్రకృతిసహజమైన ఊటజలంతో, సహజంగా వెలువడే ఆవిరులతో శరీరాన్ని శుద్ధిచెయ్యగలిగిన ఖరీదైన కేంద్రాలను ప్రపంచవ్యాప్తంగా నిర్మిస్తున్నారు. అటువంటి వాటిలో అరుదైనవిగా, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన కొన్ని విలాసాల విశేషాలు సచిత్రంగా ఈ వ్యాసంలో చదివి తెలుసుకోండి.

## శీర్షికలు

- 'దైవం' పై తమ విశ్వాసాలు, నమ్మకాల గురించి ప్రముఖులు చెప్పే కంటెంట్ పేజీలోని విషయాలు అద్భుతం. ఇది ఒక ఆధ్యాత్మిక కాలమ్ అనికూడా చెప్పవచ్చు.
- మీరు అనుకున్న పనిని అనుకున్నట్లు నెరవేర్చే 'ఇది మంచి సమయం'
- మోడలింగ్ రంగం నుండే కాకుండా వివిధ నేపధ్యాల నుండి సినిమాలలోకి వచ్చిన అందగత్తెల అంత రంగాల్ని ఆవిష్కరించే 'పర్సనల్ ఎజెండా'
- సూక్ష్మంలో మోక్షంలా, అల్పాక్షరాలలో అనంతార్థంలా ఎలా అన్వేషిస్తే సత్య సాక్షాత్కారం జరుగుతుందో, భగవత్ సాక్షాత్కారం లభిస్తుందో, ఉపనిషత్ సారాలతో పాటు వేదవిజ్ఞానాన్ని, పండుగ పరమార్థాల గురించీ ప్రతి వారం తెలియజెప్పే 'సత్యాన్వేషణ'
- చిన్నారులకు ఆటా, పాటా, మాటలను నేర్పడమే కాదు, బోల్డ్ మేధస్సునుకూడా ఇచ్చే 'అనిల్'
- వారం వారం మీ రాశుల స్థితిగతుల గురించి, మీ మంచీ చెడుల గురించి చెప్పే 'వరఫలం'
- ఎవరితోనూ చెప్పుకోలేక, శారీరక మానసిక వ్యధలను మరో మనిషితో పంచుకోలేక, సిగ్గు బిడియంతో మనసు గుట్టు విప్పుకోక మధనపడే స్త్రీ, పురుషుల 'సెక్స్ AND సైకాలజీ'
- వారం వారం ఓ ప్రముఖుడి గురించి విశేషాలన్నీ చదివాక, అప్పుడా ప్రముఖుడి గురించి అడిగే ప్రశ్న 'నేనెవరో తెలుసా!'
- 'ధనమేరా అన్నిటికీ మూలం' అంటారు కదా! ఆ ధనం మీకు కావాలంటే 'ఐ లవ్ మనీ' వారం వారం చదవండి. ఇది చదివితే డబ్బు మీ వశమవుతుంది.
- అన్ని రంగాలలోని మేధావుల గురించిన ఫన్నీ జోక్స్ 'B హ్యాపీ'
- మనల్ని పడీ పడీ నవ్వించి, ఆ నవ్వుకో ట్యూన్ కట్టించే 'బాపు కార్టూన్స్'
- అక్షరాలా అది మీ కొరకే. పేరులోనే ఉందిగా 'ఫర్ U'
- సిల్వర్ స్క్రీన్ ముందు వెనుక 'కదిలే బొమ్మల కబుర్లు' ప్రతి వారం హాట్ టాపిక్స్
- ఘనత వహించిన ప్రసిద్ధులైనవారి 'చివరి రోజుల్లో...' నుంచి నేర్చుకోవలసింది ఎంతో...
- పాఠకులే గన్‌లా పేల్చే ఫన్ ప్రశ్నల సమాధానాల శీర్షిక 'ఈ శీర్షిక మీదే'
- ప్రస్తుత హాట్‌హాట్ పొలిటికల్ టాపిక్స్‌ను బ్రీఫ్‌గా మీకు అందించేందుకు 'అంతారాజకీయమే'
- 'ఒక చిన్నమాట'నే కాని, డా॥ జె.భాగ్యలక్ష్మి కరెంట్ టాపిక్స్ బోల్డు నాల్డెజ్‌నిస్తాయ్
- వైవాటితోపాటు వారం వారం మనకు కావలసిన ఉపయుక్తమైన ఎన్నో స్పెషల్ ఫీచర్స్

## కథలు

- వయసును తగ్గించి, తేనెలూరించి, వెన్నెల కొలనులో స్నానం చేయించి, గుండె ధమనులలో, సిరలలో నరనరాన సర్రున రక్తాన్ని సరఫరా చేయించే హెల్దీ స్టోరీ 'సరసమైన కథ'
- తెలుగువారికి హాస్యమంటే ఆరో ప్రాణం. అందుకే ప్రతి వారం ఓ 'కామెడీ కథ'
- ఇవికాక ఆలోచింపచేసే కథలూ యథాతథం

## సీరియల్స్

- విభిన్నమైన ఇతివృత్తాలతో మిమ్మల్ని ఆకట్టుకుని, వారం వారం చదివించే 'సీరియల్స్'

**ఇలా ఎన్నో ఎన్నెన్నో మీ అందరికీ ఇష్టమైన నవరస సమాహారం సపరివార సమేతంగా చదవాల్సిన స్వాతి సపరివార పత్రిక సాహితీమాత కంఠసీమలో మణిహారం**